దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 233 | శుక్రవారం 28. 8. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00


## కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం

**తొలి సమయం హైదరాబాద్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం అందింది. హర్యానాలో ప్రముఖ ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి విచ్చేసి.. అక్కడి విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడటంతో పాటు.. వారిని ఉద్దేశించి డిస్టింగ్విష్డ్ పబ్లిక్ లెక్చర్ ఇవ్వాల్సిందిగా సదరు యూనివర్సిటీ కేటీఆర్ ను ఆహ్వానించింది. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ సి. రాజ్ కుమార్ ఈ మేరకు కేటీఆర్ కు లేఖ రాశారు. ఆయన రాకతోపాటు.. ఆలోచనలు విద్యార్థులకు ఇచ్చే ప్రసంగం ఎంతో స్ఫూర్తినిస్తాయని, వారిలో ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. కేటీఆర్ కు అనుకూలమైన తేదీ, సమయాన్ని బట్టీ సెప్టెంబర్, అక్టోబర్ 2026లో కార్యక్రమాన్ని నిర్వహించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు లేఖలో తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన భారత్‌లోనే తొలి రాజ్యాంగ మ్యూజియం, రైట్స్ అండ్ ఫ్రీడమ్స్ అకాడమీని సందర్శించాలని కూడా కేటీఆర్‌ను ఆహ్వానించారు. భారత రాజ్యాంగానికి ఆమోదం లభించి.. 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ రాజ్యాంగ మ్యూజియంలో రాజ్యాంగ నిర్మాణ సమయంలో ఎదురైన పోరాటాలు, సవాళ్లు, రాజ్యాంగ నిర్మాతల కృషిని ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

## భారత్ ధర్మశాల కాదు!



- దేశంలో నివసించే హక్కు పౌరులకే: అమిత్ షా
- అక్రమ చొరబాట్లపై ఉక్కుపాదం మోపాలని భద్రతా సంస్థలకు దిశానిర్దేశం
- అక్రమ చొరబాట్ల నుంచి దేశాన్ని విముక్తి చేయడమే లక్ష్యమని వెల్లడి

.. వివరాలు 4లో

## 22ఏ తీసేయకుంటే సచివాలయం ముట్టడి



- నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలి
- ప్రజల ఆస్తులపై 22ఏ తాళం.. ప్రభుత్వ భూములు అమ్మకానికి
- భూవివాదాలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు దెబ్బ
- సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- బ్రోకర్లకు ఒక్క రూపాయి ఇవ్వొద్దు..
- బాధితులకు అండగా ఉంటాం
- రేవంత్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ధ్వజం

## మోహన్ భగవత్ సభపై మమ్దానీ అభ్యంతరం

- న్యూయార్క్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ కార్యక్రమంపై రాజకీయ దుమారం
- మేయర్ తీరుపై మండిపడ్డ అమెరికన్ గాయని, నటి మేరీ మిల్బెన్

4





# అత్యుత్తమ డిజైన్లతో పర్యాటకులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలి

## ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

- మీరాలం ట్యాంక్‌ను ప్రముఖ పర్యాటక పనుల పరిశీలన
- పనులపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన
- నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలి
- చెరువులోకి మురుగు నీరు చేరకుండా అన్ని చర్యలు తీసుకోవాలి
- చెరువు నుంచి మూసీలోకి వరద నీరు వెళ్లేలా నాలాను విస్తరించాలి
- పర్యాటకులు చెరువులో వాటర్ స్పోర్ట్స్ కోసం డిజైన్ చేయాలి
- చెరువు మధ్యలో ఉన్న ఐలాండ్‌లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి
- అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్నందున మీరాలం చెరువును, పరిసర ప్రాంతాలను పర్యాటకులకు ఆకట్టుకునేలా ఏర్పాట్లు జరగాలి
- పాల్గొన్న మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు,



## ఓయూకు రూ.వెయ్యి కోట్లు ఇస్తానని..

# ఒక్క రూపాయి ఇవ్వలేదు

- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- నిధులు ప్రకటించి ఏడాది గడిచినా.. రూపాయి కూడా మంజూరు చేయలేదు
- "టీచర్లకు జీతాలు ఇచ్చేందుకు డబ్బులు లేవని స్వయంగా సీఎం అన్నారు.
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం దారిలోనే.. కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్తోంది.
- విద్యార్థుల విషయంలో మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదని చెప్తూనే ఉన్నాం.
- పాలిటెక్నిక్ కోర్సు కూడా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు.
- పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్‌లోకి వెళ్లకుండా అడ్డుకోవటం సరికాదు.
- మీ నిర్ణయం సరైనది అయితే.. మళ్లీ కమిటీ ఎందుకు వేశారు.
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.15వేల కోట్లకు చేరాయి.
- యంగ్ ఇండియా స్కూల్స్ అని గొప్పగా చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు.
- పాలిటెక్నిక్ కాలేజీలను రద్దు చేసి.. భూములు స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారు.
- తెలంగాణలో విద్యార్థులు వారి హక్కుల కోసం పోరాడుతున్నారు.



## మైనింగ్ ఏడీ నివాసంలో ఏసీబీ సోదాలు

- భారీగా ఆస్తులు గుర్తింపు
- ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల నేపథ్యంలో ఈ దాడులు
- హైదరాబాద్ ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సాయి మనోహర్, వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో సూర్యాపేట, తాండూరు, సహా 12చోట్ల తనిఖీలు
- బోడుప్పల్ ఈస్ట్ హనుమాన్ నగర్‌లోని జయరాజు నివాసంలో.. ఆస్తులకు సంబంధించిన పత్రాలు, బ్యాంకు లావాదేవీలు తదితర వివరాలు పరిశీలన



# సిపిఎస్‌ను రద్దు చేయాలి - పాత పెన్షన్ విధానం కొనసాగించాలి..

### రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలు కోసం ఉద్యోగుల మహాధర్నా

**తొలి సమయం మహబూబాబాద్, ఆగష్టు 27**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల న్యాయపరమైన హక్కులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట నేడు మహాధర్నా నిర్వహించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక, న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని (GEJAC ) టీజీఇ జాక్ నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోకపోవడంతో ఈ మహాధర్నా చేపట్టారు.

**ప్రధాన డిమాండ్లు ఈ విధంగా ఉన్నాయి**

పీఆర్సీని వెంటనే అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు మరియు డీఆర్‌లను వెంటనే విడుదల చేసి ఉద్యోగులు, పెన్షనర్లకు చెల్లించాలి

- సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలి.



- ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన రూ.10 వేల కోట్ల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి.
- నూతన జుఎసను సరైన రీతిలో అమలు చేయాలి.
- ఉద్యోగులు, పెన్షనర్ల ఇతర దీర్ఘకాలిక సమస్యలను కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.

ప్రభుత్వం ఇకనైనా ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎ+జు-జీూజ చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్ మరియు కన్వీనర్ మహమ్మద్ రఫీ కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్ కార్యాచరణను ప్రకటించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు వడ్డెబోయిన శ్రీనివాస్, మహమ్మద్ రఫీ, ఎం. సతీష్ రెడ్డి, ఎ. మురళీకృష్ణ, సునీల్ రెడ్డి, మహమ్మద్ ఫెరోజ్, బి. రమేష్,జి ప్రసాద్, ఎన్ భాస్కర్, రోహిత్, బి. రాజశేఖర్, గణేష్, ఎ. రవి, లక్ష్మి, బి. వెంకన్న, మైసా నాగయ్య, వి. సత్యనారాయణ, బి. కిరణ్ సింగ్, ఎస్. రమేష్, ముబీన్ అహ్మద్, వీరు నాయక్, మల్లారెడ్డి, కవిత, గీత, నయీమ్ పాషా, శ్రీధర్, యాకూబ్, విష్ణువర్ధన్ రెడ్డి, దేవేందర్ రాజు, సుధాకర చారి, సత్యనారాయణ, నాగముని, తదితర ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 'ఆడబిడ్డ మనసు గాయపడింది'

### టీఆర్ఎస్ పార్టీ అధినేత్రి, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత

**తొలి సమయం హైదరాబాద్**



రక్షా బంధన్ (రాఖీ పండుగ) వేళ తెలంగాణ రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. తన సోదరుడు, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీరుపై టీఆర్ఎస్ పార్టీ అధినేత్రి, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగ రోజున కేటీఆర్ అందుబాటులో లేకపోవడంపై ఆమె తీవ్ర తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పండుగ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత, సోదరుడి వ్యవహార శైలిపై మనస్తాపం చెందారు. "గత ఏడాది రాఖీ పండుగ సమయంలో ఆయన నగరంలో లేకుండా వెళ్లిపోయారు. కానీ ఈసారి ఏకంగా దేశంలోనే లేకుండా పారిపోయారు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పండుగ రోజున అన్నకు రాఖీ కట్టలేకపోవడంపై తన ఆవేదనను వెళ్లగక్కారు. కుటుంబంలోనూ, రాజకీయాల్లోనూ జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ.. "ఒక ఆడబిడ్డగా నాక్కూడా ఆత్మగౌరవం ఉంటుంది. ఆయన ప్రవర్తించిన తీరుతో నేను కూడా చాలా హర్ట్ అయ్యాను" అని పేర్కొన్నారు.

## వనపర్తి జిల్లా లో నిద్రావస్తలో అధికారులు ప్రజాప్రతినిధులు.

**తొలి సమయం , వనపర్తి , ఆగస్ట్ 27**



జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల విస్తరిస్తున్న డెంగ్యూ వ్యాధి జిల్లా కేంద్రంలో ఏమాత్రం పనిచేయని అధికారులు.కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోండి అఖిలపక్ష ఐక్యవేదిక. పట్టణంలో డెంగ్యూ బారిన పడి వివాహిత మహిళ, మరియు 8 సంవత్సరాల బాలిక మృతి వెనక అధికారుల చేతకానితనం, సరైన పరిపాలన లేకపోవడమే కారణం అంటున్న ప్రజలు.ఎప్పుడూ లేనంతగా నిస్తేజంగా వనపర్తిలో పరిపాలన. అంటూ బాహాటాంగా విమర్శిస్తున్న ప్రజలు.కొద్ది మంది ప్రజా ప్రతినిధులు మాత్రం పని చేస్తున్నారు తప్ప మిగతావారు అవినీతి రాజకీయాలకి ప్రాధాన్యమిస్తున్నారని చర్చించుకుంటున్న ప్రజలు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది ప్రజలకు సేవ చేయడానికే, ప్రజల సొమ్ముతో జీతాలు ఇస్తున్నది పనిచేయడానికి అని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కనుక ఎమ్మెల్యే గారు కలెక్టర్ వెంటనే ప్రజా ఆరోగ్యం పైన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తూ, వనపర్తి పట్టణంలో సీజనల్ వ్యాధులను అరికట్టే విధంగా పనిచేయాలని ప్రజల తరఫున ఆఖిలపక్ష ఐక్యవేదిక విజ్ఞాపన చేస్తున్నది.

## ఇల్లందు 22వ వార్డులో వార్డు సభ.

### ఓటర్లు ఆందోళన చెందొద్దు.అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షిస్తాం.

### కౌన్సిలర్ శివ కిరణ్.



**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 27:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు, బోగస్, మృతి చెందిన, వలస వెళ్లిన ఓట్లను గుర్తించి జాబితాను ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ందులో భాగంగా గురువారం ఇల్లందు మున్సిపాలిటీ 22వ వార్డు పరిధిలోని 89వ పోలింగ్ బూత్ వద్ద వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటివ కిరణ్ హాజరై ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. 22వ వార్డు పరిధిలో మొత్తం 1,254 ఓట్లు ఉన్నాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి షిఫ్టింగ్ అయిన వారు, మృతి చెందిన వారు, అన్‌మ్యాపింగ్ తదితర అంశాలను పరిశీలించిన అనంతరం ఇప్పటివరకు 1,054 ఓట్లను నిర్ధారించినట్లు చెప్పారు. మరో 19 ఓట్లు అన్‌మ్యాపింగ్ కింద గుర్తించామని, అనుమానాస్పదంగా ఉన్న 203 మంది ఓటర్లకు త్వరలో నోటీసులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శివ కిరణ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం సూచించిన గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని సమర్పించడం ద్వారా తమ ఓటు హక్కును నిరూపించుకోవచ్చని తెలిపారు. బర్త్ సర్టిఫికెట్, రెసిడెన్స్ సర్టిఫికెట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, పదో తరగతి మెమో, స్టడీ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్, బ్యాంకు పాస్‌బుక్ తదితర పత్రాల్లో ఏదైనా సమర్పించవచ్చని సూచించారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు ఓటు కూడా తొలగిపోకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, ఓటర్లు ఎలాంటి అపోహలకు గురికావద్దని కౌన్సిలర్ కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అధికారులు, బూత్ స్థాయి సిబ్బందికి వార్డు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బాలరాజు, వార్డు ఆఫీసర్ రజిని, బీఎల్‌వో అజ్మీరా సక్కుబాయి, బీఎల్‌ఏ కోలపురి ఝాన్సీ, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆలేటి ఆనందరావు, 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ కుమార్ పాసి, ప్రధాన కార్యదర్శి మాదాసు సుమన్, కాంగ్రెస్ నాయకులు శనిగారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులపై టీజీఎంసీ దాడులను ఆపాలి.



**తొలి సమయం, కారేపల్లి; ఆగస్టు, 27:**
కారేపల్లి, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రథమ చికిత్స అందిస్తున్న గ్రామీణ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) దాడులను తక్షణమే నిలిపివేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సింగరేణి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.టీజీఎంసీ చర్యలతో గ్రామీణ వైద్యులు భయాందోళనకు గురవుతున్నారని, ఆర్ఎంపీలను బదనాం చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామీణ వైద్యుల సేవలకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. గతంలో గ్రామీణ వైద్యులకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైందని, అది మధ్యలోనే నిలిచిపోయిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ ప్రక్రియను పునఃప్రారంభించాలని కోరారు. అదేవిధంగా ఆర్ఎంపీలు తమ పరిధిని దాటి వైద్యం చేయకుండా కేవలం ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందించాలని సూచించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, ఉపాధ్యక్షుడు నారపోగు సుదర్శన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసరి శ్రీనివాసరావు, దుస్సా మనోహర్, మండల నాయకులు మండెపూడి వీరయ్య చౌదరి, ఆకారపు రఘు తదితరులు పాల్గొన్నారు.

## .రోడ్డు ప్రమాదంలో మృతి.. కానిస్టేబుల్ శంకర్‌కు భారీ పరిహారం

విధి నిర్వహణ ముగించుకుని ఇంటికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన ఓ పోలీస్ కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ శాఖ, బ్యాంక్ ఆఫ్ బరోడా సంయుక్తంగా కొండంత అండగా నిలిచాయి. పోలీస్ శాలరీ ప్యాకేజీ కింద మంజూరైన రూ. 95 లక్షల భారీ బీమా పరిహారాన్ని గురువారం రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ చేతుల మీదుగా మృతుడి తల్లిదండ్రులకు అందజేశారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌లో కంబాల శంకర్ (31) ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించేవాడు. గత మార్చి 28న విధులు ముగించుకుని తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా వాడపర్తి గ్రామం వద్ద అదుపుతప్పి తీవ్ర ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాలపాలైన శంకర్‌ను మెరుగైన వైద్యం కోసం తొలుతఎయిమ్స్ ఆసుపత్రికి, ఆ తర్వాత అక్కడినుంచి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మార్చి 31న శంకర్ మృతి చెందాడు. యువకుడైన కొడుకు చనిపోవడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. కానిస్టేబుల్ శంకర్ తన వేతనాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా పోలీస్ శాలరీ ప్యాకేజీ ఖాతా ద్వారా తీసుకునేవాడు. శంకర్ ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయాన్ని అధికారులు బ్యాంకు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే బీమా క్లెయిమ్ ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో భాగంగా జీటీఎల్ కింద రూ. 15 లక్షలు, గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ కింద రూ. 80 లక్షలు కలుపుకుని.. మొత్తంగా రూ. 95 లక్షల భారీ పరిహారం మంజూరైంది. మంజూరైన ఈ రూ. 95 లక్షల చెక్కును గురువారం డీజీపీ సి.వి. ఆనంద్ తన కార్యాలయంలో శంకర్ తల్లిదండ్రులకు అందజేసి, ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సంక్షేమ విభాగం వెల్ఫేర్ ఐజీ గజరావు భూపాల్, బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్,జోనల్ హెడ్ ఎం.వి.ఎస్. సుధాకర్, ఎస్.కె. ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి సెప్టెంబరు 2న వెయ్యొద్దులు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.

**తొలి సమయం, వనపర్తి, ఆగస్ట్ 27**





తెలంగాణ ప్రజల సర్కారు కాదు. ముమ్మాటికీ నూటికి నూరు పాల్లు ఆంధ్రా ప్రయోజనాలు నెరవేర్చడానికి ఉన్న ఒక బానిస సర్కారు ఇది కాంగ్రెస్ పార్టీ అన్ని డిక్లరేషన్లలో మొత్తంగా 420 హామీలు ఇచ్చారు. సాదారణంగా దశదినకర్మ, ద్వాదశ దినకర్మ చేస్తారు. కానీ కాంగ్రెస్ పార్టీకి వెయ్యి రోజులు చేయాల్సిన సెప్టెంబర్ 2తో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు రోడ్ల మీదకు వచ్చి కాంగ్రెస్ హామీలపై నిలదీయాలి అధికారం అప్పగిస్తే వంద రోజుల్లో హామీలు అమలు చేస్తాం అని వంచించారు దేశంలో ఏ పార్టీకి చెందిన ప్రభుత్వం కూడా ఏ రాష్ట్రంలోనూ ఇంత ఘోరంగా ప్రజలను మోసం చేయలేదు. సోనియాగాంధీ,మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వరకు వివిధ రకాల మేనిఫెస్టోలను విడుదల చేసి హామీలు ఇచ్చారు.ఈ హామీలు అమలు చేయలేరని మేధావులు, ఆర్థికవేత్తలు, జర్నలిస్టులు చెబితే రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కలు మాది వందేళ్ల పైబడిన పార్టీ, మాకు అనుభవం ఉందని చెప్పుకొచ్చారు. అన్ని లెక్కలు వేసుకునే ఈ హామీలు ఇచ్చినట్లు ఢంకా భజాయించారు.ఒక్కొక్క వర్గానికి ఒక్కొక్క డిక్లరేషన్ విడుదల చేశారు. వరంగల్ లో రైతు డిక్లరేషన్, చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్, హైదరాబాద్ లో యూత్ డిక్లరేషన్ ప్రకటించారు.సెప్టెంబరు 2 నుండి ఎనిమిది రోజుల పాటు ఈ నిరసన కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. సెప్టెంబరు 1న తెలంగాణ భవన్లో లోగోను ఆవిష్కరించడం జరుగుతుంది. దాంతో పాటు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఛార్జ్ షీట్ నమోదు చేసి ప్రజలకు విడుదల చేస్తాం.సెప్టెంబరు 2న ఆరు గ్యారంటీల అమలు వైఫల్యాల మీద నియోజకవర్గాల్లో ధర్నాలు, బాకీ కార్డులు పంచడం, 420 మీటర్ల ఫ్లెక్సీల ప్రదర్శన ఉంటుంది సెప్టెంబరు 3న వ్యవసాయ విధ్వంసం మీద, 22 ఎ కింద నిషేధిత జాబితాలో పెట్టిన వ్యవసాయ భూములు, వ్యవసాయం, నీటి పారుదల, విద్యుత్, యూరియా,రైతుబీమా కొరకు గ్రామీణ ప్రాంతాల్లో రైతు సదస్సులు, హైదరాబాద్ లో ధర్నాలు నిర్వహించడం జరుగుతుంది సెప్టెంబరు 4న మహిళలకు రూ.2500, కేసీఆర్ కిట్, షాదీ ముబారక్, తులం బంగారం విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీల ఎగవేత, దివ్యాంగులకు రూ.6 వేలు, వృద్దులు, వితంతువులకు రూ.4 వేల ఫించను అంశాలపై వంటా వార్పు కార్యక్రమం నిర్వహిస్తాం సెప్టెంబరు 5న విద్యార్థులు, యువత జాబ్ క్యాలెండర్ అమలు, ఫీజు రీ ఎంబర్స్ మెంట్, యూత్ డిక్లరేషన్ అమలు డిమాండ్ చేస్తూ నియోజకవర్గాల్లో యువత, విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించడం జరుగుతుంది. ఆదిలాబాద్ మరియు సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంత 12 నియోజకవర్గాల్లో ప్రత్యేక నిరసన కార్యక్రమాలు ఉంటాయి

సెప్టెంబరు 6న హైదరాబాద్ లో భారీ ఎత్తున ఆటోలతో ర్యాలీలు. హైదరాబాద్ నగరంలో తాగునీరు, వీధి దీపాలు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బస్తీ దవాఖానాల సాధనకు ఆటో ర్యాలీలు. తెలంగాణలోని మిగతా నియోజకవర్గాలలో తాగునీరు. వీధిదీపాలు, పడకేసిన పారిశుద్ధ్యం, పల్లెల విధ్వంసానికి నిరసనగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.సెప్టెంబరు 7వ తేదీన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లా మరియు మండల ప్రజావాణి కేంద్రాలలో 420 హామీల అమలుపై సామూహిక వినతిపత్రాల సమర్పణ

సెప్టెంబరు 8వ తేదీన జిల్లా కేంద్రాలలో ఏడు రోజుల కార్యక్రమాలపై ప్రెస్ మీట్ల నిర్వహించి అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు ఇవ్వడం జరుగుతుంది. సెప్టెంబరు 10వ తేదీన జరిగే ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నిరసన కార్యక్రమాలకు సంఘీభావం తెలపడం జరుగుతుంది.ఈ ఎనిమిది రోజుల కార్యక్రమాలతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నిరసనలకు ఎక్కడికక్కడ మద్దతు తెలపడం జరుగుతుంది.ఎన్నికల సమయంలో, ఎన్నికల తరువాత మళ్లీ పార్లమెంటు ఎన్నికల సమయంలో దేవుళ్ల మీద, గుళ్ల మీద ఒట్లేశారు. ప్రజలు మరిచిపోయిన దేవుళ్లు ఉంటే కూడా గుర్తు చేసి, ఒట్లేసి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడు.గ్యారంటీ కార్డులు ముద్రించి ఇంటింటికీ పంచి అమాయక ప్రజలను మోసం చేశారు. ఈ కార్డు మీద వద్ద ఉంటే పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని పథకాలు అందిస్తామన్నారు.పెద్ద ఎత్తున ప్రజలను మోసం చేయడం అనేది భారతదేశ ఎన్నికల చరిత్రలో ఎక్కడా జరగలేదు. ఇచ్చిన హామీలు మొత్తం అమలు చేయకుండా మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది నాలుగు కోట్ల మంది ప్రజలను మోసం చేసిన దానిపై ఎవరి మీద కేసులు పెట్టాలి. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల ఫోటోలు వాడుకుని ప్రజలను మోసం చేశారు. నాడు డిక్లరేషన్లు ఇచ్చి ఇప్పుడు ఎందుకు వాటిని అమలు చేయడం లేదు ? నిరుద్యోగ భృతి అమలు ఏమయింది ? ఎలక్ట్రిక్ స్కూటీలు ఎక్కడ ? కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామకపత్రాలు ఇచ్చి మేమే ఇచ్చాం అని సిగ్గులేకుండా చెబుతున్నారు.నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీని నమ్మి వెంట నడిస్తే నేడు ఒక్క నిరుద్యోగి ముందుకు వెళ్లి మాట్లాడే మొహం కాంగ్రెస్ నాయకులకు లేదు. వారి మీద లాఠీఛార్జీలు చేసి వీపులు విమానం మోత మోగిస్తున్నారుకనీసం రైతులకు యూరియా, ఎరువులు, కరంటు ఇవ్వలేని అసమర్థం సర్కారు ఇది. ఉన్న నీళ్లను ఆంధ్రాకు వదిలేసి తమాషా చూస్తుంది. అటు గోదావరి, ఇటు క్రిష్ణాపై ఈ ప్రభుత్వం చీకటి ఒప్పందాలు చేసుకుంటుంది.ఏ అంశంలో కూడా ఈ ప్రభుత్వం తెలంగాణ ఆత్మను ఆవిస్కరిస్తున్నారు. ఎన్నో త్యాగాలతో, రెండు తరాల జీవితాలను కోల్పోయి తెలంగాణ సమాజం రాష్టాన్ని తెచ్చుకుని ఒక క్రమపద్ధతిలో ముందుకు సాగుతున్న పరిస్థితులలో కాంగ్రెస్ ఆకాశమంత ఎత్తు అబద్దాలు ఆడి ప్రజలను మోసం చేసింది.రాహుల్ గాంధీ దేశంలో యువతను ఆకట్టుకునేందు వివిధ రాష్టాలలో తిరిగి ఉపన్యాసాలు ఇస్తున్నారు. ఇవే ఉపన్యాసాలు రాహుల్ గాంధీ తెలంగాణలోని అశోక్ నగర్, ఉస్మానియా యూనివర్శిటీలకు వచ్చి చేయండి. హతాశులైన తెలంగాణ యువతకు నమ్మకం కలిగించండి.

ఆటో డ్రైవర్లు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నిరుద్యోగ యువకులు దిక్కుతోచక విపరీతమైన వత్తిడికి గురవుతున్నారు.

కాంగ్రెస్ పార్టీకి వెయ్యి రోజుల సమయం ఇచ్చాం. ప్రతిపక్ష పార్టీగా బాద్యతతో శాసనసభ లోపల, బయట ప్రజలకు అర్థమయ్యేలా పనిచేశాం

ఇప్పుడు మౌనం వీడి బీఆర్ఎస్ ప్రకటించిన నిరసన కార్యక్రమాలలో పాల్గొని ప్రజలు తమ గళాన్ని వినిపించాలి. కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టాలి.

తెలంగాణ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. హాజరైనా మాజీ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ కార్పోరేషన్ చైర్మన్లు దేవీ ప్రసాద్ రావు, సతీష్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు.

# ప్రతి ఒక్క ఓటును కాపాడుకుందాం

### సర్పంచ్ రమేష్ బాబు.

**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 27:**
విజయలక్ష్మి నగర్, ప్రతి ఒక్క ఓటును కాపాడుకోవడంతో పాటు ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (జజూా) సూచనల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) కార్యక్రమంలో భాగంగా విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసీల్దార్ సంధ్య హాజరై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ సంధ్య, సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ 2026 ఓటరు జాబితాలో నమోదు కాకుండా ఉన్న 'నో మ్యాపింగ్' (చీశ మీఖజూజూఱఅస్త్ర) ఓటర్లను జాబితాలో నమోదు చేసుకునేందుకు అవసరమైన పత్రాలపై ప్రజలకు వివరించారు. అలాగే ఇప్పటికే 2026 ఓటరు జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ పేర్లు, చిరునామా, ఇతర వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే వాటి సవరణకు అవసరమైన పత్రాల గురించి అవగాహన కల్పించారు.



ఎవరికి సంబంధించి నోటీసులు జారీ అయ్యాయో వారు తప్పనిసరిగా సంబంధిత పత్రాలను తీసుకుని తమ ప్రాంతానికి సంబంధించిన బూత్ లెవల్ ఆఫీసర్లను (దీూా) సంప్రదించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అర్హులైన ఓటర్ల హక్కు పరిరక్షించబడేలా అందరూ సహకరించాలని కోరారు. ఈ గ్రామ సభలో వార్డు సభ్యులు హరిసింగ్, సదా, సౌజన్య, వసంత, రాజకీయ పార్టీల నాయకులు అబ్దుల్ నభి, ఎట్టి హరికృష్ణ, పూనెం సురేందర్, వడ్ల శ్రీను, లాలు, కాశీ కుమార్, దీూాలు కారం పద్మ, జి. పద్మావతి, దీూాలు వంశీ, రాజు, మోహన్‌తో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# కారేపల్లిలో తుడుందెబ్బ జోరు ప్రచారం

### పోలంపల్లిలో పోస్టర్ ఆవిష్కరణ.ఐటీడీఏల ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపు.

**తొలి సమయం, కారేపల్లి; ఆగస్టు, 27:**
కారేపల్లి, ఐటీడీఏల ముట్టడి కార్యక్రమాలను విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర, జాతీయ కమిటీ నాయకుల బృందం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా మండలంలోని పోలంపల్లి గ్రామంలో ఐటీడీఏల ముట్టడి కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఐటీడీఏల ముట్టడి కార్యక్రమాలకు ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7న ఏటూరునాగారం, సెప్టెంబర్ 16న ఉట్నూరు, సెప్టెంబర్ 21న భద్రాచలం, సెప్టెంబర్ 28న మన్ననూరు ఐటీడీఏల ముట్టడి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డా. అరుణ్‌కుమార్, జాతీయ నేత బాబు, రాష్ట్ర కోశాధికారి కల్తీ రాంప్రసాద్, ఏఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, ఆదివాసీ నేత పెండకట్ల యాకయ్య, ఏఎస్‌యూ జనరల్ సెక్రటరీ కొర్నిబెల్లి గణేష్, తుడుందెబ్బ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివ తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ దంపతులు.



**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 27:**
ఇల్లందు, సీనియర్ పాత్రికేయులు, సాక్షి రిపోర్టర్ ఇల్లందుల నాగేశ్వరరావు--వసంత దంపతుల కుమార్తె చైతన్య వివాహ వేడుకకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి బాణోత్ హరిప్రియ నాయక్ దంపతులు హాజరై నూతన వధూవరులు చైతన్య--వినయ్‌లను ఆశీర్వదించారు. ఇల్లందు పట్టణంలోని వై.సి.ఓ.ఏ క్లబ్ 24 ఏరియా ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలో హరిప్రియ నాయక్ దంపతులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వధూవరులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, 2వ వార్డు మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి, 6వ వార్డు మాజీ కౌన్సిలర్ తోట లలిత శారద, టేకులపల్లి మండల మహిళా అధ్యక్షురాలు ఆమడ రేణుక, ఇల్లందు పట్టణ, మండల యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, నీలం రాజశేఖర్, ఎస్.కె. చాంద్ పాషా, వార రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లాకు చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి పనిని సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు సక్రమంగా విధులకు హాజరు కాని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. గురువారం నూతన కలెక్టరేట్ సముదాయ సమావేశపు హాల్లో జిల్లా కలెక్టర్ బోర్కేడే హేమంత్ సహదేవురావు అధ్యక్షతన జిల్లా స్థాయి ఇంజనీరింగ్ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి పనులను పూర్తి చేసే విషయంలో అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల వైఫల్యం స్పష్టంగా కనపడుతుందని అన్నారు. తాను ఇటీవల రెండు కార్యాలయాలను సందర్శించిన సమయంలో ఉద్యోగులు విధులకు గైరాహాజరైన విషయం గ్రహించానని ప్రతి ఉద్యోగి సమయపాలన పాటిస్తూ విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. గోదావరి జిల్లాలను ములుగు ప్రాంతానికి తరలించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 2 వందల కోట్ల రూపాయలను మంజూరు చేశారని, ఆ నిధులతో రామప్ప, లక్నవరం, పొట్లాపూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాలకు గోదావరి జలాలను తరలించడం జరుగుతుందని అన్నారు. రామప్పలో పూర్తిస్థాయిలో నీటిని నింపడం వలన రైతులు భూములు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, అధికారులు భూములు కోల్పోతున్న రైతుల వివరాలను సేకరించి వారికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్ ఉ బి, పంచాయతీరాజ్, ఐటీడీఏ ఇంజనీరింగ్ సెక్షన్ల అధికారులు ప్రతి పనిపై దృష్టి సారించాలని రోడ్లు, భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, ఆర్టీవో డైరెక్టర్ వసంత రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జీవో 97తో పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు నాశనం: ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97 (+ూ 97) పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీసేలా ఉందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ (జ్ఞవశ్రీఖ ఝయవఅవవతీ) ఆరోపించారు. ఇవాళ నగరంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మూడేళ్ల పాలిటెక్నిక్ సాంకేతిక కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు నేరుగా ఇంజినీరింగ్ సెకండియర్‌లో ప్రవేశం పొందే అవకాశం ఉంటుందని, అయితే ఈ కొత్త జీవో వల్ల వారి ఉన్నత విద్యా అవకాశాలు ప్రమాదంలో పడ్డాయని ఆయన పేర్కొన్నారు.

### ~నలపై ఫైర్..

జీవో 97ను తక్షణమే రద్దు చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేస్తున్నారని ఈటల రాజేందర్ తెలిపారు. విద్యార్థుల ఆందోళనను అర్థం చేసుకుని సమస్యను పరిష్కరించాల్సింది పోయి, విద్యాసంస్థల వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించి అరెస్టులు చేయించడం దారుణమని ధ్వజమెత్తారు. ప్రభుత్వం క్యాంపస్‌లలో భయాందోళన వాతావరణాన్ని సృష్టిస్తోందని తీవ్రంగా విమర్శించారు. అన్యాయమైన జీవోకు వ్యతిరేకంగా పోరాడుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు బీజేపీ (దీజీు) సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటానికి జీవో 97ను రద్దు చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి.. కానిస్టేబుల్ శంకర్‌కు భారీ పరిహారం

విధి నిర్వహణ ముగించుకుని ఇంటికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన ఓ పోలీస్ కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ శాఖ, బ్యాంక్ ఆఫ్ బరోడా సంయుక్తంగా కొండంత అండగా నిలిచాయి. పోలీస్ శాలరీ ప్యాకేజీ కింద మంజూరైన రూ. 95 లక్షల భారీ బీమా పరిహారాన్ని గురువారం రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ చేతుల మీదుగా మృతుడి తల్లిదండ్రులకు అందజేశారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌లో కంబాల శంకర్ (31) ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించేవాడు. గత మార్చి 28న విధులు ముగించుకుని తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా వాడపర్తి గ్రామం వద్ద అదుపుతప్పి తీవ్ర ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాలపాలైన శంకర్‌ను మెరుగైన వైద్యం కోసం తొలుతఎయిమ్స్ ఆసుపత్రికి, ఆ తర్వాత అక్కడినుంచి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు.
అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మార్చి 31న శంకర్ మృతి చెందాడు. యువకుడైన కొడుకు చనిపోవడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. కానిస్టేబుల్ శంకర్ తన వేతనాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా పోలీస్ శాలరీ ప్యాకేజీ ఖాతా ద్వారా తీసుకునేవాడు. శంకర్ ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయాన్ని అధికారులు బ్యాంకు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే బీమా క్లెయిమ్ ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో భాగంగా జీటీఎల్ కింద రూ. 15 లక్షలు, గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ కింద రూ. 80 లక్షలు కలుపుకుని.. మొత్తంగా రూ. 95 లక్షల భారీ పరిహారం మంజూరైంది. మంజూరైన ఈ రూ. 95 లక్షల చెక్కును గురువారం డీజీపీ సి.వి. ఆనంద్ తన కార్యాలయంలో శంకర్ తల్లిదండ్రులకు అందజేసి, ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వేగవంతం కావాలి

- **గ్రామస్థాయిలో అభివృద్ధి పనులపై ఎంపీడీవోలతో సమగ్ర సమీక్ష**
- **ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడకల గదుల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం**
- **ఉపాధి హామీ, ఉద్యానవన పంటలపై ప్రత్యేక దృష్టి**
- **ఫామ్ పాంట్స్ నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి సబ్సిడీ.**
- **జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**



**తొలి సమయం మహబూబాబాద్ ఆగస్టు 27**
గ్రామస్థాయిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు) నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు ఢ 2 దీఎఖ నిర్మాణాలు: అర్హులైన పేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరియు రెండు పడకల గదుల (2 దీఎఖ) ఇండ్ల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఎలాంటి సాంకేతిక, నిధుల సమస్యలు రాకుండా క్షేత్రస్థాయి పరిశీలన జరపాలన్నారు.రెండు పడకల గదుల నిర్మాణం కోసం ఇప్పటికే వివరాలను సమర్పించడం జరిగిందని అట్టి వాటి విచారణ చేసి ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు, విబిజి రామ్జి పథకం (**VBJ-RAMG Scheme**): వీబీజీ రామ్‌జీ పథకం అమలుతీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు, పామ్ ఫాంట్ (ఫామ్ పాండ్ / పొలం కుంట) నీటి కుంటల నిర్మాణం వల్ల రైతులకు అనేక ఆర్థిక మరియు పర్యావరణ ప్రయోజనాలు ఉంటాయి. ముఖ్యంగా నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ఇవి చాలా సహాయపడతాయి.
ప్రధాన ఉపయోగాలు మరియు లాభాలు:
– నీటి లభ్యత మరియు పంట రక్షణ: వర్షపు నీటిని నిల్వ చేయడం వల్ల వర్షాభావ సమయంలో లేదా అత్యవసర పరిస్థితిలో పంటలకు నీటిని అందించి పంట నష్టపోకుండా కాపాడుకోవచ్చు.
– భూగర్భ జలాలు పెరుగుదల: ఈ కుంటల వల్ల చుట్టుపక్కల బావులు, బోరు బావులలో నీటి మట్టం గణనీయంగా పెరుగుతుంది.
అదనపు ఆదాయంచేపల పెంపకం: పొలం కుంటలలో చేపలు లేదా రొయ్యల పెంపకం చేపట్టి అదనపు ఆదాయం పొందవచ్చు.గట్లపై పంటలు: కుంట గట్ల మీద కూరగాయలు, పండ్ల చెట్లు లేదా పశువుల మేత పెంచవచ్చు.మట్టి కోత నివారణ: వర్షపు నీరు వేగంగా కొట్టుకుపోకుండా ఆపడం వల్ల విలువైన ఉపరితల సారవంతమైన మట్టి కొట్టుకుపోకుండా ఉంటుంది.విద్యుత్ సమస్యల నుండి ఉపశమనం: వర్షపు నీటిని నేరుగా కాలువల ద్వారా పంటలకు అందించడం వల్ల విద్యుత్ బోర్లపై ఆధారపడటం తగ్గుతుంది.
ప్రభుత్వ సహాయం,
ఉద్యానవన శాఖల ద్వారా పొలం కుంటల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సబ్సిడీలను అందిస్తోంది. మీ సమీప మండల వ్యవసాయ అధికారి (**AO**) లేదా వ్యవసాయ విస్తరణ అధికారి (**AEO**)ని సంప్రదించి సబ్సిడీ వివరాలు తెలుసుకోవచ్చన్నారు,
గ్రామస్థాయిలో పచ్చదనం పరిశుభ్రత స్వచ్ఛభారత్ పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ, వ్యక్తిగత మరియు సామాజిక మరుగుదొడ్ల (టాయిలెట్స్) నిర్మాణం, వినియోగంపై దృష్టి సారించాలన్నారు.
ఉద్యానవన పంటల సాగు: వ్యవసాయంతో పాటు పామ్ ఆయిల్, ఇతర కూరగాయలు, ఉద్యానవన (హార్టికల్చర్) పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా పంట మార్పిడి విధానం వైపు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.
వికసిత్ భారత్ -- జీ రామ్ జీ (**VB-G RAM G**) పథకం (గతంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం – **MGNREGA**) ద్వారా గ్రామీణాభివృద్ధి, కమ్యూనిటీ అవసరాల కోసం వివిధ రకాల శాశ్వత భవనాలు మరియు మౌలిక సదుపాయాల నిర్మాణాలు చేపడతారు.
పథకం కింద నిర్మించే భవనాలు, గ్రామ పంచాయతీ ఢ పరిపాలనా, గ్రామ పంచాయతీ భవనాలు (పంచాయితీ సచివాలయాలు)
విలేజ్ నాలెడ్జ్ సెంటర్లు (గ్రామ సమాచార / సాంకేతిక కేంద్రాలు), గ్రామ సమైక్య / పొదుపు సంఘాల (ూఊ+) భవనాలు
ఆరోగ్యం ఢ శిశు సంక్షేమ అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు)
వ్యవసాయ ఢ గ్రామీణ జీవనోపాధి రైతు సేవా కేంద్రాలు / రైతు భరోసా కేంద్రాలు, ధాన్యం నిల్వ చేసుకునే గోదాములు, మత్స్య సంపద నిల్వ లేదా చేపల విక్రయ షెడ్లు, పశువుల షెడ్లు (కమ్యూనిటీ డెయిరీ, పారిశుధ్యం ఢ వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ / సేకరణ కేంద్రాలు, సంపద తయారీ కేంద్రాలు గ్రామాల్లో కొనసాగుతున్న ఇతర పనులను వేగవంతం చేసి, పనుల నాణ్యతలో రాజీ పడకుండా చూడాలని, మండల స్థాయిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి గ్రామ స్థాయి వరకు సభలు నిర్వహించి ఈ పథకం ద్వారా గ్రామ పంచాయతీ భవనాలు, పశు వైద్యశాలలు, తదితర అన్ని ప్రభుత్వ భవనాల నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ త్వరగా చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.
డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్, జెడ్పి సీఈవో క్షేత్రస్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో నిత్యం సమీక్షలు సమావేశాలు నిర్వహించి గ్రామస్థాయిలో ప్రభుత్వం ప్రవేశపెట్టి కొనసాగిస్తున్న అన్ని పథకాలను అర్హులైన ప్రజలందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని,
ఎంపీడీవోలు పంచాయితీ కార్యదర్శుల ద్వారా నిత్యం గ్రామాలలో అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్షలు సమావేశాలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో (ఇన్చార్జి) అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పిడి, జెడ్పి సీఈవో పురుషోత్తం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన రాజు, పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఓ రేవంత్, వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర, ఉద్యానవన శాఖ అధికారి జి.మరియన్న, వివిధ మండలాల ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూభారతి డేటా ఆధారంగా 22 ఏ ఎక్సలెంట్‌లో తేడాలు ఉంటే భూభారతి పోర్టల్ లోనే పరిష్కరించాలి...

- **ఎస్ ఆర్ ఓ లో వచ్చిన ఫిర్యాదులను వి ఈరోజు కారోజు**
- **పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి..**
- **రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్..**



**తొలి సమయం మహబూబాబాద్ ఆగస్టు 27**
రాష్ట్రంలోని భూభారతి, 22–ఏ, సమగ్ర రీసర్వే చేసేందుకు నిర్దేశించిన అంశాల పై గురువారం రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీసీ కి జిల్లా కలెక్టరెట్ లోని వీసీ హల్ నుండి కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరయ్యారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్... భూభారతి డాటా ఆధారంగా ఎక్కడైనా 22 ఎ ఎక్స్ టెంట్ లో తేడాలు వస్తే వాటిని భూభారతి పోర్టల్ లోనే పరిష్కరించాలని సూచించారు.
వ్యవసాయ, వ్యవసాయేతర భూముల్లో 22ఋ కింద నమోదు అయినట్లు ఉంటే వాటిని గుర్తించి నిర్ణీత ప్రొఫార్మాలో తాసిల్దార్ ల నుంచి సేకరించి నివేదిక సమర్పించాలని కలెక్టర్లను సూచించారు. ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేషన్ సిస్టం అమలు చేయాలని తెలియజేశారు. ఎస్ ఆర్ ఓ లో వచ్చిన ఫిర్యాదులను ఏరోజుకారోజు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంచుకొని ఆ గ్రామంలో సమగ్రంగా భూ రీసర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని వాటి సత్ఫలితాలు ఆధారంగా అన్ని గ్రామాల్లో రీ-సర్వే చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడ హైవేపై 17 ఫ్లైఓవర్లు త్వరగా పూర్తి చేయాలి: మంత్రి కోమటిరెడ్డి

నిత్యం రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిన హైదరాబాద్–విజయవాడ హైవేను 8 లేన్లుగా విస్తరించడమే పరిష్కారమని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, తాను కలిసి కేంద్ర మంత్రి నితిన్ గడ్గరీని పలుమార్లు కలిసినట్లు గుర్తుచేశారు. ఈ హైవేపై నిత్యం జరుగుతున్న ప్రమాదాలతో ఇప్పటికే వేల మంది తమ ప్రాణాలను కోల్పోయారని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. సెక్రటేరియట్‌లో గురువారం రోడ్లు భవనాల శాఖ పరిధిలోని పలు రోడ్లు, ఎన్.హెచ్ ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంతో పాటు ఇటీవల జరిగిన పలు ప్రమాదాలపై మంత్రి అధికారులను ఆరా తీశారు. హైదరాబాద్– విజయవాడ రహదారిలో గుర్తించిన 17 బ్లాక్ స్పాట్స్ పై నిర్మిస్తున్న ఫ్లై ఓవర్లు,హై మాస్క్ లైట్స్ పనుల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. దాదాపు అన్ని ఫ్లై ఓవర్లు నిర్మాణ చివరి దశలో



ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. పెద్దకాపర్తి ఫ్లై ఓవర్ ఇప్పటికే ట్రాఫిక్ అనుమతిస్తుండగా, సూర్యాపేట ఫ్లై ఓవర్ ట్రాఫిక్ అనుమతికి సిద్ధంగా ఉందన్నారు. చిట్యాల ఫ్లై ఓవర్ ఈ దసరా నాటికి పూర్తి చేయాలని, మిగతావి డిసెంబర్ చివరి నాటికి అందుబాటులోకి తేవాలని మంత్రి ఆదేశించారు. ఆ ఫ్లై ఓవర్ల నుండి ఈ సంక్రాంతికి వాహనాల రాకపోకలు సాగాలని అధికారులకు తేల్చి చెప్పారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలపై, కొన్ని చోట్ల రహదారికి రెయిలింగ్ లేని వార్తలపై ఆరా తీసిన మంత్రి... ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులకు పలు సూచనలు చేశారు. మూగ జీవులు రహదారిపైకి రాకుండా రెయిలింగ్ తో పాటు, రోడ్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నిత్యం జరుగుతున్న ప్రమాదాలు నివారించాలంటే ఈ రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులతో కలిసి మరోసారి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలుస్తామని... అవసరమైతే ప్రధాన మంత్రిని కూడా కలుస్తామన్నారు. ఎన్.హెచ్–65 విస్తరణ పనులతో పాటు, బుల్లెట్ ట్రైన్స్, ఇతర ఎన్.హెచ్.ఏ.ఐ ప్రాజెక్ట్స్ త్వరగా చేపట్టాలని కోరతామని మంత్రి పేర్కొన్నారు.

తొలి సమయం
దిన పత్రిక



# తమన్నా నటిస్తున్న ది వీవాన్ టీజర్ విడుదల



బాలీవుడ్ హ్యాండ్సమ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మైథలాజికల్ ఫాంటసీ థ్రిల్లర్ 'ది వీవాన్'. దీపక్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి అరుణాభ్ కుమార్ కథను అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు బాలాజీ మోషన్ పిక్చర్స్ ది వైరల్ ఫీవర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి. సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. సూర్యాస్తమయం తర్వాత ఎక్కడికి వెళ్లడం నిషిద్ధమో.. కథ అక్కడి నుంచే మొదలవుతుందనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఎవరైతే రాత్రి సమయంలో ఆ అడవిలోకి వెళ్తారో వారు తిరిగి రారనే ఒక దట్టమైన చీకటి శక్తి, రహస్యాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇందులో సిద్ధార్థ్ మల్హోత్రా ఇప్పటివరకు చూడని సరికొత్త యాక్షన్ అవతార్‌లో కనిపించగా, ఆయనకు ఆ అడవికి మధ్య ఏదో గూఢమైన సంబంధం ఉందని తమన్నా పాత్ర చెబుతుంది. టీజర్ చివర్లో వచ్చే విజువల్స్ దైవిక శక్తులు మరియు పురాణాల నేపథ్యాన్ని గుర్తుచేసేలా ఉన్నాయి. ఈ చిత్రంలో సిద్ధార్థ్, తమన్నాలతో పాటు సునీల్ గ్రోవర్, మనీష్ పాల్, శ్వేతా తివారీ మరియు అనూప్ సోని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ఇరుముడి నిలిపివేతపై ప్రేక్షకుల ఆందోళన



నారాయణపేట జిల్లా మక్తల్‌లో స్థానిక వెంకటరమణ థియేటర్ వద్ద బుధవారం ఉదయం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎంతో ఆసక్తిగా తిలకించాలనుకున్న రవితేజ 'ఇరుముడి' చిత్రాన్ని ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అకస్మాత్తుగా నిలిపివేయడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రేక్షకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ థియేటర్ గేటు ఎదురుగా బైఠాయించి పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. గత రెండు రోజులుగా ఈ సినిమా కోసం జనం భారీగా పోటెత్తుతున్నారు. తమ సొంత పనులను సైతం పక్కన పెట్టి థియేటర్‌కు చేరుకుంటున్నప్పటికీ, టికెట్లు దొరక్క నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని ప్రేక్షకులు వాపోయారు. కనీసం నేడైనా సినిమా చూసే అవకాశం ఉంటుందని ఆశతో వస్తే, ప్రదర్శన రద్దు చేశారన్న వార్త వారిని నిరుత్సాహానికి గురిచేసింది. అవసరమైతే నేలపై కూర్చుని లేదా నిలబడి అయినా సినిమా చూస్తామని, ఎంతటి రద్దీనైనా భరిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ హఠాత్ పరిణామంతో స్థానికంగా కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

## సుహాస్ విలన్‌గా సముద్ర నేపథ్య కథతో మండాడి




కోలీవుడ్ నటుడు సూరి హీరోగా, టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ విలన్ పాత్రలో నటిస్తున్న పాన్-ఇండియన్ చిత్రం 'మండాడి'. సముద్రం నేపథ్యంలో రాబోతున్న ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను 'సెల్ఫీ' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన మతిమారన్ పుగళేంది ఈ చిత్రానికి కథ అందించి దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. తమిళనాడులోని తీర ప్రాంతాలకు చెందిన సాంప్రదాయ బోట్ రేస్ పోటీల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. సముద్రం నేపథ్యంలో సాగే హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా ఇది రూపొందుతోంది. ఇందులో సూరి సరసన మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, తెలుగు నటుడు సుహాస్‌తో పాటు ప్రముఖ నటుడు సత్యరాజ్, రవీంద్ర విజయ్, బాల శరవణన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌లో వచ్చే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ చాలా ఇంప్రెస్సివ్‌గా ఉంది. ఈ సినిమా కోసం హీరో సూరితో పాటు నటుడు సుహాస్ ఎలాంటి బాడీ డబుల్స్ లేకుండా సముద్రంలో రిస్కీ యాక్షన్ సన్నివేశాలు, బోట్ రేస్ సీక్వెన్స్‌లలో చాలా కష్టపడి నటించినట్లు తెలుస్తుంది.

## రోమాంచకం ట్రైలర్ విడుదల




టాలీవుడ్ అగ్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పణలో, 'మేమ్ ఫేమస్' చిత్రం ద్వారా యూత్‌లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న తాజా సినిమా 'రోమాంచకం' . భద్రకాళి పిక్చర్స్ మరియు ప్రణయ్ రెడ్డి వంగా సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి వేణుగోపాల్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సుమంత్ ప్రభాస్ సరసన అనంతిక సానిల్‌కుమార్ కథానాయకిగా నటిస్తుండగా, వాసుకి వైభవ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 3న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కాబోతుండగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కేవలం సాధారణ ప్రేమకథా చిత్రంగా కాకుండా, నేటి ఆధునిక కాలంలోని డేటింగ్ యాప్స్, రిలేషన్‌షిప్స్ మరియు ఊహించని మలుపులతో కూడిన యూత్ ఫుల్ రొమాంటిక్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు ట్రైలర్ చూస్తే స్పష్టమవుతోంది. ట్రైలర్‌లో సుమంత్ ప్రభాస్ తనదైన తెలంగాణ నేటివిటీ యాసతో పాటు, తన మార్క్ కామెడీ అండ్ ఎనర్జిటిక్ నటనతో మరోసారి యువతను ఆకట్టుకునేలా కనిపించారు. మొదట ఎంతో సరదాగా, క్యూట్‌గా సాగే ఈ లవ్ స్టోరీ ఆ తర్వాత ఇంటెన్స్ ఎమోషన్స్, ఊహించని గొడవలు మరియు ఉత్కంఠభరితమైన మలుపులతో ఎలా సాగిందనే అంశాలను ట్రైలర్‌లో ఎంతో ఆసక్తికరంగా చూపించారు. సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ చిత్రానికి ప్రెజెంటర్‌గా వ్యవహరిస్తుండటంతో, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## మరో మాఫియా డాన్ కథ

### యశ్ టాక్సిక్ మూవీ విశ్లేషణ

కేజీఎఫ్' ఫ్రాంచైజీ తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా అనగానే 'టాక్సిక్'పై దేశవ్యాప్తంగా అంచనాలు మొదలయ్యాయి. దానికి తగ్గట్టే ఈ సినిమా ప్రచార చిత్రాలు కూడా సినిమాపై ఆసక్తిని పెంచాయి. భారీ తారాగాణంతో, హాలీవుడ్ స్థాయి అత్యున్నత సాంకేతిక విలువలతో, ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో బుధవారం 'టాక్సిక్' విడుదలైంది. గంగా (నయనతార), రాయ(యశ్) అక్కాతమ్ముళ్లు. చిన్నతనంలోనే అమ్మానాన్న దూరం కావడంతో రాయను గంగే అమ్మగా మారింది. తన జీవితాన్ని పణంగా పెట్టి మరీ తమ్ముడ్ని పెంచి పెద్ద చేసింది. చిన్నతనం నుంచీ నేర ప్రపంచంలోనే పెరిగి పెద్ద కావడంతో ఇద్దరూ నేరప్రవృత్తితోనే ఎదుగుతారు. గోవా నేరసామ్రాజ్యానికి తన తమ్ముడ్ని అధిపతిగా చూడాలనుకుంటుంది గంగ. అందుకోసం అప్పటికే గోవాను ఏలుతున్న ఓ మాఫియా డాన్‌తో చేతులు కలుపుతుంది. ఆ గ్యాంగ్‌లో రాయ కీలకమైన వ్యక్తిగా ఎదుగుతాడు. మాఫియా డాన్ కూతురు రెబెక్కా(తార సుతారియా) రాయకు చేరువవుతుంది. ఇద్దరూ ఒకటవుతారు. మరోవైపు ప్రత్యర్థుల దాడులు, ప్రతిదాడులతో కథ సాగుతూ ఉంటుంది. ఇంతలో రాయకు రాయల్ సర్కస్‌లో పనిచేసే నాడియా(కియారా అద్వానీ) పరిచయం అవుతుంది. మానసికంగా, శారీరకంగా కూడా ఇద్దరూ ఒకటవుతారు. ఈ క్రమంలో నాడియా గర్భవతి అవుతుంది. తన కూతురుని కాదని వేరొక అమ్మాయితో రాయా తిరుగుతున్నాడని తెలిసి మాఫియా డాన్ మండిపడతాడు. ఈ క్రమంలో జరిగిన కలామటీలో ఆ మాఫియా డాన్ రాయ్ చేతులో హతుడవుతాడు. అనుకోని పరిస్థితుల్లో శత్రువుల చేతుల్లో రాయా అక్క గంగ, రాయా ప్రేయసి నాడియా చిక్కుకుంటారు. కడుపులో ఉన్న బిడ్డను చంపుతామని బెదిరించి, నాడియా చేతులతోనే గంగను దండగులు చంపిస్తారు. అక్క చావుకు కారణమైన ప్రియురాలిని రాయ క్షమించాడా? శిక్షించాడా? నాడియా జీవితం ఎలాంటి మలుపు తీసుకున్నది? అక్క కోరిక ప్రకారం రాయా గోవా మాఫియా సామ్రాజ్యానికి అధిపతిగా ఎదిగాడా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ. కేజీఎఫ్'లో ఎలాగైతే నేర ప్రపంచంలో పెరిగి, డాన్‌గా ఎదుగుతాడో.. ఇందులోనూ దాదాపుగా అంతే. అదే ధోరణిలో కథ సాగింది. అందులో అమ్మ సెంటిమెంట్. ఇందులో అక్క సెంటిమెంట్. తప్పు చేసిన ఓ తండ్రి మానసిక వేదనే ఈ సినిమా కథ అని చెప్పొచ్చు.

## కంగనాపై ప్రశ్నలు అడగడం ఆపితేనే ఆ వివాదం ముగుస్తుంది: తాప్సీ



బాలీవుడ్ నటి తాప్సీ పన్ను తన రాబోయే చిత్రం 'గాంధారి' ప్రమోషన్స్‌లో భాగంగా మీడియా అడిగిన ప్రశ్నలపై తీవ్రంగా స్పందించారు. తనపై కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు, గత వివాదాల గురించి మళ్లీ మళ్లీ మీడియా ప్రశ్నలు అడుగుతుండటంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ప్రజలు, మీడియా తమను ఈ వివాదం గురించి అడగడం ఆపివేస్తే ఈ సమస్య ఎప్పుడో ముగిసిపోయేదని, కానీ అందరికీ ఈ వివాదాలు చూసేందుకు ఆసక్తి ఉండటం వల్లే పదే పదే ఈ ప్రశ్నలు అడుగుతున్నారని తాప్సీ పేర్కొన్నారు. "మీరు ఈ విషయాన్ని ఎందుకు ముగియనివ్వరు? మా ఇద్దరిని ఈ ప్రశ్నలు అడగడం ఆపేస్తే ఈ సమస్య కూడా ముగిసిపోతుంది" అని ఆమె అక్కడి పాత్రికేయులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇక ఈ వివాదానికి ప్రధాన కారణం తాప్సీ ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో. తాను కంగనాను వ్యక్తిగతంగా ఎప్పుడూ కలవలేదని, ఆమె గురించి తనకున్న అభిప్రాయం తన పెంపకాన్ని, ఆలోచనలను ప్రతిబింబిస్తుందని, అలాగే కంగనా ఆలోచనలు ఆమె పెంపకాన్ని సూచిస్తాయని తాప్సీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కంగనా రనౌత్ తీవ్రంగా స్పందిస్తూ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పోస్టులు పెట్టారు. తాప్సీ తన సినిమా ప్రమోషన్ కోసం హెడ్‌లైన్స్‌లోకి వచ్చే ప్రయత్నం చేస్తోందని, ఆమె ఒక చీప్ కాపీ అని మండిపడ్డారు.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...